ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 215 గురువారం 28 మార్చి 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

# ప్రజల అజెండాయే.. మన అజెండా.. సీఎ జగన్



**ఆంధ్ర ప్రగతి/ప్రొద్దుటూరు మార్చి 27:** ఎన్ని కష్టాలు వచ్చినా 2.70 లక్షల కోట్ల రూపాయలు పేదలకు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. 2024 ఎన్నికల సమారానికి సిద్ధం అంటూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారు. అందుకే మన జెండా ఏ జెండాతోనూ జత కట్టడం లేదన్నారు. ప్రజల అజెండాయే మన అజెండా అని ఆయన అన్నారు. భావితరాల కోసం విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చామన్నారు. మంచికి మద్దతు పలికి సంక్షేమాన్ని కాపాడాలని ఆయన కోరారు.పేదల వ్యతిరేకులను...ఈ దుష్టచతుష్టయాన్ని తరిమేందుకు మీరు సిద్ధమేనా? అని జగన్ ప్రశ్నించారు. మే 13న ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి, మరో వంద మందికి చెప్పి వైసీపీని గెలిపించాలని ఆయన కోరారు. అభివృద్ధి నిరోధకులను, పేదల వ్యతిరేకులను ఓడించడానికి సిద్ధమేనా? అని అడిగారు. మరో నలభై రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయని, మనకు పోటీగా ఉంది కుట్రలు చూసే కూటమి అని అన్నారు. నమ్మించి ప్రజలను నట్టేట ముంచడంలో చంద్రబాబుకు నలభైఐదేళ్ల అనుభవం ఉందన్నారు. అబద్ధాలు చెప్పడంలో, మోసాలు చేయడంలో, వెన్నుపోటు పొడవడంలో అనుభవం ఉంది ఈ పెద్దమనిషికి అని అన్నారు. మ్యానిఫేస్టోను ఎన్నికల అనంతరం చెత్తబుట్టలో వేసే అనుభవం ఉందన్నారు. కుటుంబాలను చీల్చడంలో కూడా అనుభవం ఆయనకు ఉందన్నారు. వివేకాను చంపిన వారు...చిన్నాన్నను ఎవరు చంపారో? ఎవరు చంపించారో? ఆ దేవుడికి, ఈ జిల్లా ప్రజలు అందరికీ తెలుసునని, కానీ ఇద్దరు చెల్లెమ్మలను ఎవరు పంపారో? వాళ్ల వెనక ఎవరు ఉన్నారో తెలుసునని అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకాను దారుణంగా

వివరాలు 2లో

# రాయలసీమను రాళ్ల సీమగా మార్చిన సీమ ద్రోహి జగన్: చంద్రబాబు



**ఆంధ్ర ప్రగతి/పలమనేరు మార్చి 27:** రాయలసీమను రాళ్ల సీమగా మార్చిన ఘనుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని టీడీపీ అధినేత చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలను ఓటు అడిగే హక్కు కూడా వైసీపీ నేతలకు లేదని, రాష్ట్రానికి, ప్రజలకు ఏం చేశారని ఇప్పుడు వచ్చి ఓట్లు అడుగుతారని విమర్శించారు.'ప్రజాగళం' పేరిట ప్రారంభించిన ప్రచారంలో భాగంగా పలమనేరులో నిర్వహించిన ప్రచారయాత్రలో అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు ప్రతిపక్ష నేత చంద్రబాబు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రారంభించిన ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడంలో వైసీపీ తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని బాబు మండిపడ్డారు. "ఎన్నికలకు 'మేమంతా సిద్ధమని' ఆయన తిరుగుతున్నారు.. ఆయనను ఇంటికి పంపించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని అర్థం కావట్లేదు"అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నిద్రిస్తున్న నీళ్ల ప్రాజెక్టులు"టీడీపీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సాగునీటి ప్రాజెక్ట్‌లకు పెద్దపీట వేశాం. కరువు సీమలో కూడా నీళ్లు పారాయి. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సాగునీటి ప్రాజెక్ట్‌ల విషయంలో రాజీ పడలేదు. ఈ ప్రాజెక్ట్‌ల కోసం ఐదేళ్లలో రూ.68వేల కోట్లు ఖర్చు చేశాం. రాయలసీమలోనే రూ.12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్ట్‌లు మేము ప్రారంభించినవే. వీటిలో హంద్రీనీవా ప్రాజెక్ట్‌పై రూ.4,200 ఖర్చు చేసి పనులను పరుగులు పెట్టించాం. వీటిని టీడీపీ ప్రభుత్వంలోనే 90 శాతం పూర్తి చేశాం. కానీ అప్పుడు ప్రభుత్వం మారింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ఈ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడంలో మొద్దునిద్ర పోతోతంది. మిగిలిన 10 శాతం పనులను కూడా ఇంకా పూర్తి చేయలేదు. పైగా అధికారంలోకి వచ్చాయ ఎన్నడూ లేని విధంగా 25 ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లను అటకెక్కించి అసహ్యపు చరిత్ర వైసీపీది. వైసీపీ ప్రభుత్వం రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్ట్‌ల కోసం కేవలం రూ.2,165 కోట్లే కేటాయించారు" అని వైసీపీ టార్గెట్‌గా మండిపడ్డారు చంద్రబాబు.ముసుగు వీరుడు వస్తున్నాడురాయలసీమను రాళ్ల సీమగా మార్చిన సీమ ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి అని చంద్రబాబు ధ్వజమెత్తారు. "రాయలసీమకు కృష్ణ నీళ్లు అందించిన సీఎం.. ఎన్‌టీఆర్. అదే రాయలసీమను కరువు ప్రాంతంలా.. రాళ్ల సీమలా మార్చిన సీఎం.. వైఎస్ జగన్. ఈ ముసుగు వీరుడు వస్తున్నాడంటే ఖాళీ రోడ్లు స్వాగతం పలకాలి. రానున్న ఎన్నికల్లో ప్రజలే ఈ సీఎంకు గుణపాఠం నేర్పాలి. జనం గెలవాలంటే జగన్ దిగిపోవాలి. రాష్ట్ర ప్రయోజనం కోసం కూటమి కట్టాం అంటే మమ్మల్ని విమర్శిస్తున్నారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న జగన్.. కేంద్రంలో బీజేపీ పెట్టిన అన్ని బిల్లులకు అంగీకార ముద్ర వేశారు.

వివరాలు 2లో

# మళ్లీ వైసీపీలోకి అంబటి రాయుడు..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 27:** టిమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు గతంలో వైసీపీలో చేరిన కొంతకాలానికే రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. వైసీపీకి దూరమైన రాయుడు ఆ తర్వాత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి ఆయనకు మద్దతు తెలిపారు కానీ, తర్వాత ఎక్కడా కనిపించలేదు. తాజాగా అంబటి రాయుడు మళ్ళీ వైసీపీలో చేరే సంకేతాలు వస్తున్నాయి. సిద్ధం అంటూ ట్విట్టర్లో ట్వీట్ చేయటమే ఇందుకు కారణం. అంబటి రాయుడు ట్వీట్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. రాయుడు తిరిగి వైసీపీలో చేరనున్నారని ఊహాగానాలు ఊపందుకున్నాయి.అంబటి రాయుడు గుంటూరు నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేయనున్నారని ప్రచారం జరిగింది. రాయుడికి ఎంపీ టికెట్ ఇవ్వని కారణంగానే వైసీపీకి దూరమయ్యాడని కూడా వార్తలొచ్చాయి. కానీ, దుబాయ్ లో నిర్వహించిన ఇన్టర్నేషనల్ 20లీగ్‌లో ఎమ్ఐ ఎమిరేట్స్ కి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, లీగ్ రూల్స్ ప్రకారం రాజకీయలలో యాక్టివ్ గా ఉండకూడదన్న నియమానికి లోబడి ఈ నిర్ణయం తీసుకున్నానని క్లారిటీ ఇచ్చాడు.మొత్తానికి జనసేనలో చేరతారని ఊహాగానాలు వచ్చిన తర్వాత సిద్ధం అంటూ అంబటి రాయుడు ట్వీట్ చేయటం ఆసక్తికరంగా మారింది.

# ఆత్మసాక్షి సర్వే ప్రకారం 2014 ఫలితాలు 2024లో రివర్స్ కాబోతున్నాయా..?

**ఆంధ్ర ప్రగతి/అమరావతి మార్చి 27:** ఏపీలో ఏ పార్టీ గెలుస్తుందో తెలుసుకోవడానికి ప్రముఖ సంస్థలు తరచూ సర్వేలు చేస్తున్నాయి. ఆత్మసాక్షి గ్రూప్ సర్వేలో వైసీపీకి 48.5 శాతం ఓట్లు వస్తాయని తేలింది.టీడీపీ కూటమికి 46.5 శాతం ఇతరులకు 3 శాతం ఓట్లు వస్తాయని ఆత్మసాక్షి గ్రూప్ చెబుతోంది. 2 శాతం ఓటర్లు ఇంకా ఏ నిర్ణయానికి రాని వారి జాబితాలో ఉన్నారని సమాచారం అందుతోంది. ఆ సర్వే ప్రకారం వైసీపీకి 93 నుంచి 106 స్థానాలు వచ్చే అవకాశం ఉంది.లోక్ సభ స్థానాల్లో 15 నుంచి 17 స్థానాలు వైసీపీ సొంతమవుతాయని ఈ సర్వే చెబుతోంది. కూటమికి గరిష్టంగా 69 స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఈ సర్వే వెల్లడించడం గమనార్హం. మరో విధంగా చెప్పాలంటే 2014 ఎన్నికల ఫలితాలు 2024లో రివర్స్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఈ



సర్వే సారాంశం. చాలా సంస్థలు సర్వేల ఫలితాలను ప్రకటిస్తున్నా నియోజకవర్గాల వారీగా ప్రకటించడం లేదు. ఆత్మసాక్షి సర్వేతో ఏపీలో వార్ వన్ సైడ్ కాబోతుందని క్లారిటీ వచ్చేసిందని కామెంట్లు వ్యక్తమవుతూ ఉండటం గమనార్హం. అయితే సర్వేల ఫలితాలను పూర్తిస్థాయిలో నమ్మలేమని కామెంట్లు వినిపిస్తున్నాయి. సర్వేలను నమ్ముకుని వెళ్లడానికి బదులు ప్రజల అభిమానాన్ని గెలుచుకుంటే సులువుగా ఎన్నికల్లో విజయం సాధించే అవకాశం అయితే ఉంటుందని చెప్పవచ్చు. వైసీపీ, టీడీపీ విజయం కోసం ఇస్తున్న హామీలు సైతం ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. సంక్షేమాన్ని నమ్ముకుని వైసీపీ ముందుకెళుతుండగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి కూడా చేస్తామని తెలుగుదేశం చెబుతోంది. ఏ పార్టీని నమ్మాలో అర్థం కావడం లేదని న్యూట్రల్ ఓటర్లు చెబుతుండటం గమనార్హం. ఎన్నికలకు మరో 47 రోజులు ఉండగా ఎన్నికల ఫలితాలు ఏ పొలిటికల్ పార్టీకి అనుకూలంగా వస్తాయో చూడాలి. ఈసారి ఇరు పార్టీలకు ఎన్నికల ఖర్చు కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని కామెంట్లు వ్యక్తమవుతున్నాయి.

# ఎన్నికల సంఘం సీరియస్..! ఇద్దరికి షోకాజ్ నోటీసులు జారీ..



**ఆంధ్ర ప్రగతి/పశ్చిమ బెంగాల్, మార్చి 27:**పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కంగనా రనౌత్‌లపై అభ్యంతర వ్యాఖ్యలు చేసిన నేతలపై ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్, కాంగ్రెస్ నాయకులు సుప్రియా శ్రీనెట్‌లకు ఈసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 29న సాయంత్రం 5గంటల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి బాలీవుడ్ నటి కంగనాకు బీజేపీ టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. అయితే, కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనెట్ కంగనా ఫొటోను షేర్ చేస్తూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు.

# కేజ్రీవాల్ భార్య సంచలన వ్యాఖ్యలు

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ మార్చి 27:**ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను నిన్న ఈడీ కస్టడీలో ఉన్న తన భర్త కేజ్రీవాల్‌ను కలిశానని చెప్పారు.లిక్కర్ కేసు డబ్బు ఎక్కడ ఉందో రేపు కేజ్రీవాల్ కోర్టులో దేశ ప్రజలకు చెబుతార న్నారు. దాని ఆధారాలు బయటపెడతారని ఆమె తెలిపారు. కేజ్రీవాల్‌కు డయాబెటిస్ ఉందని, షుగర్ లెవల్స్ సరిగ్గా లేవన్నారు. గడిచిన రెండేళ్లలో ఈడీ 250 పైగా ప్రాంతాల్లో సోదాలు చేసిందని ఒక్క పైసా దొరలేకదన్నారు. మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేందర్ జైన్ నివాస ంలో ఎలాంటి డబ్బులు దొరక లేదని సునీతా కేజ్రీవాల్ తెలిపా రు. అరవింద్ కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడన్నారు. తన శరీర ం



జైల్లో ఉన్నా.. ఆత్మ ప్రజల్లోనే ఉందని వెల్లడించారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీ వాల్‌ను ఈడీ అధికారులు 21న అరెస్ట్ చేశారు. 22న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చగా.. ఆయనకు న్యాయస్థానం 6 రోజుల ఈడీ కస్టడీకి విధించింది. ఈరోజుతో ఈడీ కస్టడీ ముగుస్తు ంది. రేపు కేజ్రీవాల్‌ను కోర్టు ముందు ప్రవేశపెట్టనున్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్‌ను మరో ఐదు రోజులు ఈడీ అధికారులు కస్టడీకి అడిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 27:** రోజురోజుకు వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత వడగాల్పుల సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. టీవీ చానల్స్ తో పాటు రేడియోలో వార్తలు వింటూ వార్తాపత్రికలు చదువుతూ ఎంత తీవ్రత గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎండ తీవ్రత వల్ల అప్రమత్తంగా వుంటూ ఈ క్రింది సూచనలు పాటించాలన్నారు.నెత్తికి టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకొని తెలుగు కాటన్ వస్త్రాలు ధరించండి. అదేవిధంగా కళ్లకు రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించండి. వీలైనంతవరకు ఇంట్లో ఉండటానికి ప్రయత్నించండి. దాహం వేయకపోయినా తరచుగాగా నీటిని తాగండి.ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోస్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగండి.వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో, దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అవసరమైన చికిత్స చేయించాలి.ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు గాని నిమ్మకాయ రసం గాని కొబ్బరినీరు గాని తాగాలి.తీవ్రమైన ఎండలో బయటకు వచ్చినప్పుడు తల తిరుగుట, వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలోని వైద్యుని సంప్రదించండి.ఇంటి వాతావరణం చల్లగా ఉంచుకోండి. ఫ్యాన్ వాడండి. చల్లని నీరుతో స్నానం చేయండి.తక్కువ ఖర్చుతో కూడిన చల్లదనం కోసం ఇంటి పైకప్పులపై వైట్ పెయింట్, కూల్ రూఫ్ టెక్నాలజీ, క్రాస్ వెంటిలేషన్ ధర్మకోల్ ఇన్సులేషన్ ను ఉపయోగించండి.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు చేయకూడనివి.ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. వేసవి కాలంలో నలుపు రంగు, మందంగా ఉండే దుస్తులు ధరించరాదు. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 3 గంటల మధ్యకాలంలో బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనులు చేయరాదు.బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదు. వీరిపై ఎండ ప్రభావం త్వరగా చూపే అవకాశం ఉంది.శరీరాన్ని డిహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాలు మానుకోండి.ప్రకాశించే బలుపులనువాడడం మానుకోండి. అవి అనవసరమైన వేడిని విడుదల చేస్తాయి.

# కుల మత రాజకీయ పార్టీలు లేకుండా అందరికి మేలు చేస్తున్న జననేత జగనన్న మాత్రమే: శిల్పారవి రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి కుల మత రాజకీయ పార్టీలు భేదాలు లేని నాయకుడిగా అందరికి మేలు చేస్తున్న జననేత జగన్న చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ లోకి రావడం సంతోషంగా ఉందన్నారు. బుధవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష సమక్ష్యంలో నబి రసూల్, కలాం భాష, మహబూబ్ బాష, గ్రైనేట్ మాలి, ఇర్షాద్ అధ్వర్యంలో నంద్యాల పట్టణం ముస్లిం మైనార్టీకి చెందిన బిస్మిల్లా ఫ్రై ఉడ్ , టింబర్ డిపో సుబాన్, కుటుంబ సభ్యులు, మౌలానా, నిజా ముద్దీన్, కుటుంబ సభ్యులు, సోదరులు చేరడం జరిగింది. వీరం దరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. పార్టీ భలోపేతానికి విజయానికి కృషిచేయాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మాట్లాడుతూ... పేదల పక్షపాత ప్రభు త్వంగా, కుల ,మత, రాజకీయాలకు అతీతంగా అందరిని ఒకే విధంగా చూస్తున్న జననేత జగనన్న చేపడుతున్న సంక్షేమా భివృ





ద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలోకి రావడం అభినంద నీయమన్నారు. ప్రతిపక్షాలు పొత్తులు పెట్టుకొని కండువాలు కప్పుకొని ఎన్నికల్లో జగనన్నను.. ఢీ కొట్టే ప్రయత్నాలు విఫలం అవుతాయన్నారు. మైనార్టీలకు జగనన్న పాలనలో ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి వచ్చినా జగనన్నను ఏమిచేయ లేరన్నారు. ముస్లింల ద్రోహి అంటూ నాడు బీజేపీ విధానాలను వ్యతిరేకించిన చంద్రబాబు నేడు బీజేపీతో అంటకాగుతున్నారని పేర్కొన్నారు. పేదల నాయకుడు, పేదల పక్షపాతి జగనన్న రానున్న ఎన్నికల్లో రెండవ సారి సీఎ పీఠం అధిష్టించడం ఖాయం అన్నారు. వైఎస్సార్సీపీలోకి అధిక శాతం ముస్లిం మైనార్టీలు చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ చేరిన వారిలో సద్దాం కలాం నిజాము ద్దీన్ అబ్దుల్ రెహమాన్ సాదిక్ వల్లి ఇమ్రాన్ మదర్ సా ఉన్నారు.

# ప్రజల అజెండాయే.. మన అజెండా.. సీఎ జగన్

(మొదటి పేజీ తరువాయి)

చంపిన బహిరంగా తిరుగుతున్న హంతకుడికి అందరూ మద్దతిస్తున్నారన్నారు. ఆ హంతకుడికి మద్దతిస్తున్నది చంద్రబాబు, ఎల్లోమీడియా, రాజకీయపదవుల కోసం తపించి పోతున్న తమ వాళ్ల అని అన్నారు. చిన్నాన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడించిన వాళ్లతో చెట్టాపెట్టాలేసుకుని తిరుగుతున్నదెవరో ప్రజలకు తెలుసుకోవాలన్నారు. అదంతా వదిలి పెట్టి తనపై లేని పోని నిందలు వేస్తున్నారన్నారు. అంతా బాబు బంధువులే...బ్రెజిల్ నుంచి చంద్రబాబు వదిన చుట్టం డ్రగ్స్ ను విశాఖకు తీసుకు వస్తే సీబీఐ పట్టుకుందన్నారు. ఆ దాడులు జరిగిన వెంటనే ఎల్లో బ్రదర్స్ భయపడిపోయి మన మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ కంపెనీ యజమానులు బాబు బంధువులు, సన్నిహితులేనని అన్నారు. నేరం జరిగితే చేసేది వాళ్లు.. తోసేది వైసీపీ పైన అని జగన్ అన్నారు. అందరూ ఏకమై తనపై యుద్ధం చేస్తున్నారన్నారు. ఒకే ఒక్కడిపై ఒంటరిగా వచ్చే ధైర్యం ఎవరికీ లేదు అంటే దానికి కారణం ప్రజలు, దేవుడి దయ అని జగన్ అన్నారు. అభివృద్ధిని ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకూ ఎవరు వెళ్లి చూసినా తెలుస్తుందన్నారు. ప్రొద్దుటూరులో నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో మాట్లాడారు సీఎం జగన్. మా చిన్నాయన వివేకానందరెడ్డిని ఎవరు చంపారో మీ అందరికీ తెలుసు.బాబాయ్ ని ఎవరు చంపారో.. ఎవరు చంపించారో.. ఆ దేవుడికి.. ఈ ప్రజలకు అందరికీ తెలుసు. కానీ తనపై బురద జల్లేందుకు ఇద్దరు చెల్లెమ్మలను ఎవరు పంపించారో..? వారి వెనుకాల ఎవరు ఉన్నారో మీ అందరికీ రోజూ కనిపిస్తూనే ఉంది. చిన్నాన్నను అతి దారుణంగా చంపిన హంతకుడికి మద్దతు ఇస్తున్నారు.వాడిని చంద్రబాబు, అతని ఎల్లో మీడియా నెత్తిన పెట్టుకుంటున్నాయి అని ఆరోపించారు. 75 ఏళ్ల బాబును చూడండి.. తన మేనిఫెస్టోలో ఉన్నది ఎక్కడ ఉంటుంది అంటే వెతుక్కోవాలి. ఎన్నికల అయిపోయాక మేనిఫెస్టో ఎక్కడ కనిపించదు. పొరపాటున ప్రజలకు గుర్తుకొస్తే.. చంద్రబాబును కొడతారేమోనని భయం. అందుకే మే 13న ఫ్యాన్ మీద రెండు ఓట్లు వేసి మరో వంద మందికి చెప్పి మనందరి పార్టీని గెలిపించండి. ఏపీలోని విశాఖపట్నానికి బ్రెజిల్ నుంచి వచ్చిన డ్రగ్స్ వెనుక బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కుటుంబ సభ్యులే ఉన్నారని ఏపీ సీఎం వైఎస్ జగన్ సంచలన ఆరోపణలు చేశారు.యాత్రలో పలువురిని కలుసుకుంటూ వారితో మాట్లాడుతూ సీఎం జగన్ ముందుకు సాగారు. ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం జగన్ మాట్లాడుతూ తన ప్రభుత్వంలో జరిగిన మేలు గురించి ప్రజలకు వివరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మన టార్గెట్ 175 సీట్లు అన్నారు. లోక్ సభ స్థానాల్లో మన టార్గెట్ 25కి 25 ఎంపీ సీట్లు అని పేర్కొన్నారు.మీరు సిద్ధమా అని అడుగుతున్నానన్నారు. దుష్టచతుష్టయాన్ని ఎదుర్కొనేందుకు నేను సిద్ధం అన్నారు. నన్ను గెలిపించడానికి మీరు సిద్ధమా? అని ప్రజలను అడిగారు. మేము సిద్ధం అంటూ ప్రొద్దుటూరు వేదికగా కార్యకర్తలకు పిలుపునిచ్చారు వైఎస్ జగన్. కడప జిల్లా ప్రజలు నన్ను బిడ్డలా చూసుకున్నారు.. మీ అభిమానానికి కృతజ్ఞతలు అన్నారు సీఎం నాపై ఒంటరిగా వచ్చే ధైర్యం ఎవరికీ లేదన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబును తిట్టిన పార్టీలతో.. ఏమాత్రం సిగ్గులేకుండా పొత్తులు పెట్టుకున్నారని విమర్శించారు. అబద్ధాలు, మోసాలు చేసేవారు మనకు పోటీగా ఉన్నారని మన ప్రత్యర్థిగా కుట్రలు చేసే కూటమి ఉందని ఆరోపించారు. ఎన్నికల సమయంలోనే మేనిఫెస్టో గుర్తుంటుంది కానీ ఎన్నికలు కాగానే మేనిఫెస్టో చెత్తబుట్టలో వేస్తారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది..అలాగే రూ.3 వేల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం.. ఆర్బీకేలను ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 80శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. డీబీటీ ద్వారా రూ.లక్షా 90 వేల కోట్లు మహిళలకు లబ్ధిచే కూరిందని వివరించారు. మహిళలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. రూ. 10 లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచామని చెప్పారు. రాష్ట్రానికి కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. కరోనా వల్ల రాష్ట్రానికి ఆదాయం తగ్గినా పథకాలు ఆపలేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు మీకు అందిఉంటే మరోసారి వైఎస్ఆర్సీపీకి ఓటు వేసి గెలిపించమని ప్రొద్దుటూరు సభ నుంచి ప్రజలను కోరారు వైఎస్ జగన్.

# రాయలసీమను రాళ్ల సీమగా మార్చిన సీమ ద్రోహి జగన్: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

కానీ గత ఎన్నికల సమయంలో మైనారిటీలకు ఇచ్చిన ఏ హామీనైనా జగన్ నెరవేర్చారా?"అని ప్రశ్నించారు. కాగా తాము గతంలో ఎన్‌డీయే కూటమిలో ఉన్నప్పుడు మైనారిటీలకు ఎన్నడూ అన్యాయం జరగలేదని, వారికి చెప్పిన వాటికన్నా ఎక్కువ పథకాలనే అమలు చేశామని వెల్లడించారు. రాయలసీమకు చేసిన అన్యాయంపై రాయలసీమలో జగన్‌ను ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు చంద్రబాబు.టిడిపి అధికారంలోకి రాగానే మదనపల్లిని జిల్లా చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం రాత్రి స్థానిక బెంగళూరు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంపైన వ్యతిరేకతను ఓటురూపంలో చూపించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం నిజాయతీదేనన్నారు. ముస్లింల జీవితాలను ఛిద్రం చేసిన ఘణత వైసిపిదేనన్నారు.బటన్ నొక్కే ముఖ్యమంత్రి బటన్ నొక్కిన తర్వాత ఎంత బొక్కాడో చెప్పాలని తెలిపారు. రావణాసుర పాలన అంతమయ్యే రోజులు దగ్గర పడ్డాయన్నారు. కరెంట్ బిల్లులు అమాంతం పెంచి పేదల రక్తాన్ని పీల్చే జలగను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. పెరిగిన కరెంట్, ఇంటిపన్నులు, పెట్రోల్, డీజిల్, రిజిస్ట్రేషన్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు మనసులో పెట్టుకుని ఓటు వేయాలని కోరారు.నిరుద్యోగం పెరిగిపోయిందని జాబ్ కేలండర్ ఇస్తానని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే తామంతా మిత్రపక్షంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. మద్యానికి అలవాటు పడినవారు పగలంతా కష్టపడి రాత్రి అయితే సంపాదించిన డబ్బులు పెరిగిన మద్యం ధరలకు పెట్టి ఇంటికి ఏమీ తీసుకెళ్లలేక నరకయాతన పడుతున్నారని తెలిపారు. ఓట్ల కోసం అందరికీ మద్యం తాగిస్తారని ఆ మత్తులో ప్రజలు ఉంటే ఓట్లు వాళ్లే వేసుకుంటారన్నారు.టిడిపి అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంటుందన్నారు. అధికారులు ఇన్నాళ్లూ అధికార పార్టీకి సహాయపడ్డారని అయితే ఉన్న కొన్ని రోజులైనా పారదర్శకంగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వంలో జీతాలు రాని పరిస్థితి ఉందని దాన్ని టిడిపి అధిగమించి అందరికీ సరైన సమయంలో జీతాలు అందజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రం గంజాయి మత్తులో ఊగుతోందని మదనపల్లెలో కూడా గంజాయిని యువతకు అలవాటు చేశారన్నారు.తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో జగన్మోహన్‌రెడ్డి లాంటి పనికిమాలిన ముఖ్యమంత్రిని చూడలేదని పేర్కొన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రవేశపెట్టి హంద్రీ-నీవా మొదలు పెట్టానని గుర్తు చేశారు. మదనపల్లె ప్రజలకు తాగు, సాగునీరు అందించే దిశగా తాను ఎంతో కృషి చేస్తే ఈ ఐదేళ్ల కాలంలో ఒక్క టిఎంసి నీరు కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. మైనార్టీలు అందరూ జనసేన, బిజెపి పొత్తుతో ఎవరికీ నష్టం కలగనివ్వనని హామీ ఇచ్చారు.గతంలో చేసిన అభివృద్ధికంటే ఈసారి మదనపల్లెలో షాజహాన్ బాషాను గెలిపిస్తే రెట్టింపు ఉత్సాహంతో అభివృద్ధి చేసి చూపిస్తాయన్నారు. సిద్ధం అంటున్నారు. దేనికి సిద్ధం.. ఓడిపోవడానికి వైసిపి సిద్ధమన్నారు. సొంత చెల్లిని గౌరవించలేని వాడికి రాష్ట్రంలోని ఆడపడుచులను ఎంత మాత్రం గౌరవిస్తాడో ఆలోచించాలని తెలిపారు.టిడిపి రాగానే విద్యుత్ భారం తగ్గిస్తామని, అన్నా క్యాంటీన్‌లు తెరచి పేదవాడికి అన్నం పెడతామని తెలిపారు. పాపాల పెద్దిరెడ్డి అన్నం తినడం మానేసి ఉదయం అల్పాహారం కింద ఇసుక, మధ్యాహ్న భోజనం కింద మైనింగ్ రాత్రి భోజనానిని ఇరిగేషన్ ప్రాజెక్టులు తినేస్తున్నాడన్నారు. పుంగనూరుకు తండ్రి తంబళ్లపల్లికి చిన్నాన్న , రాజంపేటకు కొడుకు ఉండటానికి మీకేమైనా అన్నమయ్య జిల్లాను రాసి ఇచ్చేశారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా డబ్బులను పక్కదారి పట్టిస్తున్నారని తానొస్తే అక్రమ కేసులు పెట్టించారన్నారు. మదనపల్లెలో భూకబ్జాలకు పాల్పడుతున్న వారిని అడ్డుకుని మదనపల్లెను కాపాడుతామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, తంబళ్లపల్లె, రాయచోటి టిడిపి అభ్యర్థులు షాజహాన్ బాషా, నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, చల్లా రామచంద్రారెడ్డి, జయచంద్రరెడ్డి, రాంప్రసాద్‌రెడ్డి, నాయకులు ఎస్.మస్తాన్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, నాదెండ్ల విద్యాసాగర్, నాదెండ్ల శివన్న, శ్రీరామ్ చిన్నబాబు, ఆర్‌జెడి వెంకటేష్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 28వ వార్డు నుండి యువత టీడీపీ నుండి వెసీపీలోకి చేరిక



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల పట్టణం 28వ వార్డు గూడ్స్ షెడ్, ఇస్లాంపేటకు చెందిన యువత టీడీపీ నుండి వైసీపీలోకి బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, వైఎస్సార్సీపీ నంద్యాల పట్టణ క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుసేన్, నాయబ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్ష్యంలో వైఎస్సారీపీలోకి చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆటో కార్మికులకు వాహన మిత్ర పథకం ద్వారా ప్రతి ఏడాది 10వేల రూపాయలను అందజేస్తున్నారని, అలాగే కుల వృత్తుల వారికి ఆర్థిక సాయం అందజేస్తున్నారని మీరందరు జగనన్నకు బాసటగా నిలవాలని కోరారు. నంద్యాలలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నదని, నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్నసందర్భంలో నంద్యాల నుండి బహిరంగ సభలను నిర్వహించారని గుర్తుకు చేశారు. నేడు ఇడుపులపాయ నుండి మేము సిద్ధం సభ ప్రారంభం అయ్యిందని, ఈ బస్సు యాత్ర సభ ప్రొద్దుటూరులో దిగ్విజయం అయ్యిందని తెలిపారు. అలాగే నంద్యాలలో సభను విజయవంతం చేయడానికి అందరు సిద్ధం కావాలని కోరారు. పార్టీలో చేరిన వారు హుసేన్, జయపాల్, ఆఫ్ జాన్, సుబాన్, కరీం, ఖాదర్, ఇమ్రాన్, రఫి, మిత్రులు ఉన్నారు.

# ఎన్నికల వేళ టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు




**ఆంధ్ర ప్రగతి/కల్లూరు మార్చి 27:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం దొడ్డిపాడు గ్రామంలోని దాదాపు 50 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు మన ప్రియతమ నాయకులు, పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారు మరియు పాణ్యం యువనేత శ్రీ.కాటసాని శివ నరసింహ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే గారు మరియు యువనేత ఒక్కొక్కరికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అందరం కలిసి కట్టుగా పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం అని అన్నారు ఎమ్మెల్యే గారు.చిన్న,ఉసేన్ మియ్య,రాజు, గోవిందు, సోమన్న,కాశిం వలి,సుభాన్, మిన్నేళ్ల,చాంద్ బాషా, శాంతి, జూలక్క, రాణెమ్మ, రమిజాబి, మాసుంభి, రామాంజనమ్మ, ప్రమీలమ్మ, మహాలక్ష్మి, ఫాతిమా, శరీఫా తదితర 50 కుటుంబాలు ఈరోజు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. బిపెద్ద టేకురు హనుమంతు రెడ్డి,చంద్రారెడ్డి, మునిస్వామి, మహేష్, మహమ్మద్ రఫీ,మన్సూర్ ఆలీ,సుధాకర్ రెడ్డి, సలీం,ఈశ్వర్ రెడ్డి,ఫక్రుద్దీన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలకి జగన్ ఏం చేసాడో చెప్పాలి

**- మాజీ మంత్రి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల నియోజకవర్గానికి నేడు సీఎం జగన్ వస్తున్న తరుణంలో నంద్యాలకు జగన్ ఏం చేశాడో చెప్పి నంద్యాలలోకి రావాలని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి 5 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏమి లేదని .. నీరు , నిధులు , నియామకాలు కల్పించడంలో ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ఒక పరిశ్రమ గాని ఒక ప్రాజెక్టు గానీ తీసుకురావడంలో విఫలమైందని నంద్యాలకు జగన్ ఏం చేశారో చెప్పి నంద్యాల్లోకి రావాలని వారు డిమాండ్ చేశారు అభివృద్ధి అంటే తెలుగుదేశం అని ఇంకో 50 రోజుల్లో వైసీపీ పాలన అంతమవుతుందన్నారు. తెలుగుదేశం వచ్చిన తర్వాత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని ధరలు తగ్గించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు.



# వైసిపి పాలనలో బెస్తలకు తీవ్ర అన్యాయం

**- బెస్త సాధికార కమిటి జిల్లా అధ్యక్షులు పిజి వెంకటేష్**



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 27:** వైసిపి పాలనలో గత అయిదు సంవత్సరాలుగా బెస్తలకు తీవ్ర అన్యాయం చేసి,ఏమి ఉద్దారించమని చెప్పటానికి జగన్ బస్సు యాత్ర చేపడు తున్నారని,నంద్యాల బస్సు యాత్రలో బెస్తలకు సమాధానం చెప్పాలని బెస్త సాధికార నంద్యాల కమిటి జిల్లా అధ్యక్షులు పి.జి.వెంకటేష్ బుధవారం ప్రకటనలో ప్రశ్నించారు.217 జిఓ తెచ్చి సంప్రదాయ మత్స్యకారులైన బెస్తల నడ్డి విరిసింది వాస్తవం కాదా ?వివిధ ఆంక్షలతో 50సంవత్సరాల. పించన్లు కోత కోసింది వాస్తవం కాదా ?రాయలసీమలోని బెస్తలకు చేపల వేట నిషేధ సమయంలో ఇవ్వాల్సిన మత్స్యకార భరోసా ఇవ్వకుండ ప్రాంతీయ వ్యత్యాసం చూపింది వాస్తవం కాదా ? బెస్త కార్పొరేషన్ కు చిల్లి గవ్వ కూడ నిధులు ఇవ్వకుండ బెస్తలకు అన్యాయం చేసింది మీరు కాదా అని అన్నారు. రాష్ట్రములో దాదాపు 15లక్షల జనాభా కలిగిన బెస్తలను బెస్త కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లకు మాత్రమే పరిమితం చేసి,ఎటువంటి నామినేటెడ్ పదవులు కాని పార్టీ పదవులు కాని చట్టసభల్లో కాని బెస్తలను నియమించకుండ సామజిక అన్యాయనికి పాల్పడ్డారని మండిపడ్డారు.రేపు నంద్యాలలో చేపట్టే బస్సు యాత్రలో జగన్ రెడ్డి బెస్తలకు సమాధానం చెప్పాలన్నారు.అలాగే రాష్ట్రములోని బెస్తలు కూడ వైసిపి పార్టీ చేసిన అన్యాయలపై నిలదీయాలని అయన పిలుపునిచ్చారు.

# జూపాడుబంగ్లా ఎస్సీ ప్రీమెట్రిక్ హాస్టల్ వార్డెన్ ఎన్ ఉమాదేవి పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి

**- హాస్టల్లో జరుగుతున్న ఆరోపణలపై నిజ నిర్ధారణ కమిటీ వేసి వాస్తవాలను బయట పెట్టాలి**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని ఎస్సీ ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించడానికి వెళ్లిన విద్యార్థి సంఘ నాయకులపై దురుసుగా ప్రవర్తించి, చొచ్చుకు వచ్చి హాస్టల్ నుంచి బయటకు వెళ్లే విధంగా హాస్టల్లోని సమస్యలను బయటకు రానీయకుండా ప్రవర్తిస్తున్నటువంటి హాస్టల్ వార్డెన్ ఎన్ ఉమాదేవి ని తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేయాలని, హాస్టల్లో జరుగుతున్న ఆరోపణలపై నిజనిర్ధారణ కమిటీ వేయాలని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.మద్రిస్వామి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దక్క. కుమార్ సహాయ సాంఘిక సంక్షేమ కార్యాలయం నందు ఫిర్యాదు లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.మద్రిస్వామి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దక్క కుమార్ మాట్లాడుతూ జుపాడు బంగ్లా మండలంలోని ఎస్సీ బాలికల వసతి గృహమును పి డి ఎస్ యు,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలుగా హెూలీ పండుగ ప్రభుత్వ సెలవుదినం రోజున హాస్టల్ వార్డెన్ ఎన్ ఉమాదేవి గారు ఉన్నా సమయంలో హాస్టల్లోకి వెళ్లడం జరిగింది. వార్డెన్ తో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం పరిశీలించడానికి వచ్చామండి అంటూ అలాగే ఆన్లైన్లో విద్యార్థుల సంకే 157 ఉంది ఇక్కడ విద్యార్థులేమో అంత కనబడడం లేదు మేడం అలాగే గుడ్లు పాలు ఎంత మేరకు ఇస్తున్నారు అలాగే కాంపౌండ్ వాళ్ళు ఎప్పుడు రెడీ అవుతుందండి అనే లోపే అప్పటికే విలేకరులతో మాట్లాడుతున్న గార్డెన్ కోపాగ్రహంతో మీదకు దూసుకు వస్తూ ఎవర్రా మీరు మిమ్మల్ని ఎవర్రా లోపలికి రానిచ్చింది ఎలా వస్తారు మీరు అంటూ పరమ నీచమైన బూతులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించి అలాగే విద్యార్థులకు సైగా చేయగా హుటాహుటిన విద్యార్థులందరూ ఏకమై వార్డెన్ వైపు వెళ్లి మాపై విరుచుకుపడుతూ మమ్మల్ని హాస్టల్ నుంచి ఎలాగైనా సరే బయటికి పంపించే విధంగా హాస్టల్లో ఉన్న సమస్యలను బయటకు రానివ్వకుండా చేస్తూ , విద్యార్థులు అందర్నీ ఆమె కనుసందుల్లో బంధించి ఎవరైతే హాస్టల్ సమస్యలను ప్రశ్నిస్తారు వారిపై విరుచుకు పడే విధంగా విద్యార్థులను రెచ్చగొడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ, విద్యార్థుల కడుపులు కొడుతూ, హాస్టల్లోని సమస్యలను విద్యార్థులు బయటకు చెప్పుకోలేని విధంగా వారిని భయభ్రాంతులకు గురిచేసి రెడ్డమ్మ పెత్తనం చేస్తున్న హాస్టల్ వార్డెన్ ఎన్.ఉమాదేవి కావున జిల్లా అధికారులు తక్షణం స్పందించి హాస్టల్లో జరుగుతున్నటువంటి సమస్యలపై అలాగే ఆరోపణలపై తక్షణమే నిజ నిర్ధారణ కమిటీ వేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే హాస్టల్లో జరుగుతున్న అన్ని కారణాలను ఎవరైతే హాస్టల్ సమస్యలపై ప్రశ్నిస్తున్నారో వారిపై హాస్టల్ యంత్రాంగాన్ని, విద్యార్థులను రెచ్చగొట్టి మీదకు వదులుతుందన్నారు. కదా అన్న ఉద్దేశంతో ఉన్న వార్డెన్ పై తక్షణం శాఖ పరమైన చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించాలని అలాగే వారి ఆస్తులపై విచారణ జరపాలని, హాస్టల్లో జరుగుతున్న ఆరోపణల పై జిల్లా అధికారులు స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృశ్య హాస్టల్లో సందర్శించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లేనిపక్షంలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను సమీకరించి ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.



# నంద్యాలలో ఘనంగా హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు







**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 27:** బుధవారం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా నంద్యాల జనసేన పార్టీ కార్యాలయంలో నంద్యాల రాంచరణ్ యువ శక్తి జిల్లా అధ్యక్షులు పబ్బతి రవికుమార్ జనసేన పార్టీ నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వనాథ్ జనసేన నాయకులు పిడతల సుధాకర్ నంద్యాల రామ్ చరణ్ అభిమానులు మరియు జనసైనికుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి శ్రీ ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి బైరెడ్డి శబరి , నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. జనసైనికులు మెగా అభిమానులు అందరు ఒకతాటిపై వచ్చి మా ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు . అంతే కాకుండా రామ్ చరణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మెగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బ్లడ్ డొనేట్ చేయడం వల్ల మరో ఇద్దరికీ సహాయ పడడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ బ్లడ్ డొనేట్ చేయాలని అందులో ఎటువంటి అపోహలు పెట్టుకోరాదని తెలియజేశారు . సాయి జయంత్, సందీప్, సురేష్, నగేష్, అమర్, రాజశేఖర్, శ్రీనివాసులు జనసైనికులు మెగా అభిమానులు భారీసంఖ్యలో పాల్గొని రక్తదానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు అందరు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి రక్త దాతలకు ప్రశంసా పత్రాలు అందచేయటం జరిగింది.

# నంద్యాలలో ఎన్నికల సమర శంఖారావం పూరించిన ఎమ్మెల్యే శిల్ప రవి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల నియోజకవర్గం లో బుధవారం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల పట్టణం 6వ వార్డు నుండి ఎన్నికల సమర శంఖారావాన్ని పూరించారు. ముందుగా తండ్రి మాజీ మంత్రి శిల్పమోహన్ రెడ్డి, చిన్నాన్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ల ఆశీస్సులను తీసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి సమర శంఖారావాన్ని పూరించారు. ప్రచారంలో భాగంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి రాను ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నీ సా, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి.పి నాగిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఆరో వార్డు కౌన్సిలర్ పురందర్ కుమార్ హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.... వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 5 సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారాన్ని చేపడుతున్నామని తెలిపారు. గత ఏ ప్రభుత్వం ఎన్నడు చేపట్టనటువంటి విధంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి తెలియజేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో పారదర్శక పాలన, అవినీతికి తావులేకుండా ప్రజలకు మేలు చేసి నేడు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి ఓట్లను అడుగుతున్నామన్నారు. నంద్యాల నియోజ కవర్గంలో 225 రోజులపాటు ప్రతి వార్డుకు, గ్రామానికి వెళ్లి గడపగడపను తాకామన్నారు. నేడు ప్రతి పక్షాలు వెళ్లి ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. కూటమిగా ఏర్పడి ఒక్కొక్కరు కాకుండా అందరు కలిసికట్టుగా చేస్తున్న



ప్రయత్నాలు విఫలం కావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో జగనన్న పనిచేశాడు కాబట్టే ఓట్లను అడుగుతున్నామన్నారు. 15 సంవత్సరాలుగా నంద్యాల నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వారు మంత్రిగా, డిప్యూటీ స్పీకర్ గా, కౌన్సిల్ చైర్మన్ గా అనేక పదవులను చేపట్టినా నంద్యాలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. కేపలం వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 3 సంవత్సరాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. పగలు పొత్తులతో 3కండువాలను వేసుకొని తిరుగుతూ రాత్రి మాత్రం చీకటి మంతనాలు చేస్తున్నారన్నారు. నంద్యాలలో పొత్తులు పెట్టుకున్నా ధైర్యంగా కండువాలు కప్పుకొని ప్రచారానికి వెళ్లలేని నాయకులను ప్రజలు గమనించాలన్నారు. సీఏఏ అమలుకు నాడు వ్యతిరేకించిన వీరంతా నేడు వారితోనే వంత పాడుతూ ఉన్నారని. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ ఉన్న టీడీపి అభ్యర్థి నంద్యాలకు ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. నేడు తాము ఇచ్చిన వాటి గురించి చేసిన వాటి గురించి చెబుతూ ప్రజల్లోకి వెళ్తున్నామని, ప్రతి పక్షాలు మాత్రం చేస్తామని చెబుతున్నారని వీరిని ప్రజలు ఎలా నమ్ముతారో చూడాలన్నారు.



నంద్యాలలో 4వ సారి వైఎస్సార్సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని, బంపర్ మెజారిటీతో ఎమ్మెల్యే గా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి గెలవడం తథ్యం అన్నారు. నూటికి నూరు శాతం జూన్ 4వ తేది రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి సీఎంగా పదవి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు మండల కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షుడు పి పి మధుసూదన్ రెడ్డి, నంద్యాల మండల కన్వీనర్ బసవేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, నంద్యాల పట్టణ అధ్యక్షులు పడకండ సుబ్రహ్మణ్యం, జాకీర్ హుస్సేన్, పున్నా శేషయ్య, కన్వీనర్లు దాల్మిల్ అమీర్ , సాయిరాం రెడ్డి, సలాముల్ల, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జులు, గిరిజన సమాఖ్య అధ్యక్షుడు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 27:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో నున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్ణయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ ఎ. పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరపున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బిజెపి పార్టీ తరఫున చంద్రశేఖర్, వైయస్సార్సీపి తరఫున అనిల్ అమృత రాజు, సాయిరాం రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ తరఫున పూల నరసింహులు, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,



కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు చేపట్టాలనుకున్న ఎన్నికల ప్రచార కార్యకలాపాలకు ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలన్నింటికి ముందస్తు అనుమతులు పొందాలన్నారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధిచి ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ, ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీలను గుర్తించామని రాజకీయ పార్టీల అభిప్రాయాలు సేకరించి ఆమోదం కొరకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదనలు సమర్పిస్తామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు.జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఉల్లంఘన చర్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు 40 మంది రెగ్యులర్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. రాజకీయ ప్రచారంలో పాల్గొన్న 12 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. సి విజిల్ ద్వారా 81 ఫిర్యాదులు అందగా 22 వాస్తమని తేల్చి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి సువిధ సర్వీసు ద్వారా152 దరఖాస్తులు వచ్చాయని అందులో 132 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాకు సంబంధించి వచ్చే నెల 16వ తేదీ వరకు కూడా ఫార్మ్-6 అభ్యర్థనలు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఫార్మ్-8 ద్వారా షిఫ్టింగ్ కు ఏప్రిల్ 15 వరకు అభ్యర్థనలు స్వీకరిస్తామన్నారు.

# ఎన్నికలలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచడానికి పర్మిషన్ ఇవ్వండి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల కలెక్టర్ ఆఫీస్ నందు రాజకీయ పార్టీల సమావేశం జరిగింది, ఈ యొక్క సమావేశానికి సి.పి.ఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు హాజరయ్యి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం పార్టీగా నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు కి ,ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రాహుల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి ప్ర ప్రచారం చేసుకోవడానికి కరపత్రాలు పంచడానికి కూడా ముందస్తు అనుమతులు తప్పనిసరి అంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి( సీఈవో) ముఖేష్ కుమార్ మీనా చెప్పడంపై మేము అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము ఎన్నికలలో కరపత్రాలు పంపిణీ కి ఇంటింటి ప్రచారాన్ని కూడా 48 గంటల ముందు అనుమతి తీసుకోవాలన్న నిబంధనలను ప పున:పరిశీలించాలని ఎలా వీలవుతుందని కరపత్రాలు పంపిణీ



చేయాలన్న అనుమతి తీసుకోవాలంటే కష్టమని సిపిఎం పార్టీగా మిమ్మల్ని కోరుతున్నాము, ఈ నిబంధన ఆచరణ సాధ్యం కాదన్నారు జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర ఏర్పాటుచేసిన జండా పోల్స్ బ్యానర్లు తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని, అదేవిధంగా మేడే కార్యక్రమాల నిర్వహణకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అనుమతించాలని వారు కోరారు, నంద్యాల జిల్లాలో ప్రజా సంఘాలు ,కార్మిక సంఘాలు, జండా పోల్స్, జండా దిమ్మలు తొలగించకూడదని అలా తొలగించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, తొలగించకుండా ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు, 2019లో పెట్టిన బైండోవర్ కేసుల పేరుతో పార్టీ కార్యకర్తలను స్టేషన్కు పిలిపించి వేధించడం సరికాదని వారు చెప్పారు, భారత కమ్యూనిస్టు పార్టీ( మార్క్సిస్ట్ )సిపిఎం పార్టీ ఇచ్చిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందిస్తూ ఇంటింటికి పంచే కరపత్రాలపై రెండు రోజులలో స్పందిస్తామని ,అలాగే జిల్లాలో జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర ఉండే జెండాకు మాత్రమేపర్మిషన్ ఇస్తామని, అలాగే మేడే కూడా పర్మిషన్ ఇస్తామని, అదేవిధంగా బైండోవర్ కేసుల పేరుతో కార్యకర్తలను వేధించకుండా ఎస్పీ కి ఆదేశాలు ఇస్తామని వారు అన్నారు.

# బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ కూటమికి బిగ్ షాక్...

**ఆంధ్ర ప్రగతి/బనగానపల్లె మార్చి 27:** ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు(గబ్బర్ సింగ్) జనసేన పార్టీకి బై బై చెప్పారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ పార్టీలో చేరిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు (గబ్బర్ సింగ్) బనగానపల్లె పట్టణం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ నిర్వహన సభ్యుడు చిన్నబాబు అలియాస్ గబ్బర్ సింగ్ బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ యువ నేత కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త ఉమ్మడి జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు ( గబ్బర్ సింగ్)



జనసేన పార్టీకి గుడ్ బై చెప్పడం జరిగిందని చెప్పారు. జనసేన పార్టీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీకి తాకట్టు పెట్టడం జరిగిందని ఆ అవమానాన్ని భరించలేక నేడు జనసేన పార్టీని వీడి వైఎస్ఆర్ పార్టీలో చేరడం జరిగిందని చెప్పారు. సినిమా అభిమానం వేరు రాజకీయ అభిమానం వేరని గబ్బర్ సింగ్ రాకతో రుజు వు కావడం జరిగిందని చెప్పారు. జనసేన పార్టీని విడి వైఎస్ఆర్ పార్టీలో చేరిన చిన్న బాబుకు వైయస్సార్ పార్టీలో సముచితస్థానం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తర్ జాహీద్ హుస్సేన్, జిల్లా వైఎస్ఆర్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి పెద్దన్న, పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి, షేక్షావలి, మొయిన్ ,ఇర్ఫాన్, కటిక కరిముల్లా, గౌస్ పీర్‌లు పాల్గొన్నారు.

# జిల్లాలో తాగునీటి సమస్యకు ప్రభుత్వ నిధులను విడుదల చేసి పరిష్కరించాలి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి 27:** నంద్యాల జిల్లాలో 29 మండలాలలో తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొని ఉందని ప్రభుత్వమే నిధుల విడుదల చేసి తాగునీటి బోర్లను రిపేర్ చేసేందుకు మంచి నీటి సమస్య లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ అధికారులు చొరవ చూపి పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. కార్యాలయంలో. విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో ప్రభుత్వ అధికారులు ఎన్నికల హడావిడిలో ఉన్నారని వేసవి ఎద్దడి ఇంకా మొదలుకాకముందే జిల్లావ్యాప్తంగా 29 మండలాలలోని పలు గ్రామాలలో చెరువులు ఎండిపోయి మంచినీటి సమస్య తీవ్రంగా ఉండడం తాగునీటి బోర్లు నీటి ఆవిరితో సరిగా పనిచేయక నీటి




ఎద్దడి ఏర్పడిందని స్వయంగా జిల్లా కలెక్టర్ 18 మండలాల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ప్రకటించారని జిల్లాలోని అనేక గ్రామాలలో పంచాయతీ నిధులు స్వయాన ముఖ్యమంత్రి తన పథకాలకు వాడుకోవడం వల్ల నిధులు కోరుతూ ఉందని ఏ విధంగా గ్రామ సమస్యలు సర్పంచులు తీరుస్తారని అన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ కృష్ణా జలాలను రాయలసీమ తో పాటు పక్క రాష్ట్రానికి నంద్యాల జిల్లా నుండి నీటి సరఫరా జరుగుతుందని పక్కనే ఉన్న నందికొట్కూరు. ఆత్మకూరు ప్రాంతాలకు త్రాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి అనేక గ్రామాలలో నీటి సమస్యలతో పాటు అనేక సమస్యలు జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి ప్రభుత్వ అధికారులను ఎన్నికల విధులను నిర్వహిస్తూ మంచినీటి సమస్యకు ప్రభుత్వ నిధులను విడుదల చేసి గ్రామాలలో ఉన్న ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# స్థానిక చట్టాలు,అనుమతుల మేరకు రాజకీయ ప్రకటనలు

**- వీటికి అనుగుణంగానే రాష్ట్ర, జిల్లా స్థాయి పార్టీ కార్యాలయాల్లో హోర్డింగ్ల అనుమతి - పార్టీల తాత్కాలిక కార్యాలయాల్లో 4. 8 అడుగుల బ్యానర్, ఒక ప్లాగ్‌కు అనుమతి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా**

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, మార్చి27:** రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో శాశ్వత ప్రాతిపదికన ఉన్న రాజకీయ పార్టీల కార్యాలయాల్లో స్థానిక చట్టాలు, అనుమతుల మేరకు ప్రస్తుతం ఉన్న రాజకీయ ప్రకటనల హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. బుదవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు ముందస్తు చేస్తున్న ఏర్పాట్లును, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు తీరును సమీక్షించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ మంగళవారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో సమావేశం నిర్వహించిన సందర్భంగా పార్టీల శాశ్వత కార్యాలయాల్లో హోర్డింగులను తొలగించడంతో పాటు పలు సమస్యలను తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఎప్పటి నుండో శాశ్వత ప్రాతిపదిక ఉన్న పార్టీ కార్యాలయాల్లో అనుమతి పొంది ఉన్న హోర్డింగులను తొలగించకుండా కొనసాగించాలన్నారు. అయితే ఆ హోర్డింగుల నిర్మాణాలు బలహీనంగా ఉంటే భద్రత దృష్ట్యా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాల్లో 4, 8 అడుగుల బ్యానర్, ఒక ప్లాగ్ ను అనుమతించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తప్పని సరని, అయితే ఇందుకు 48 గంటల ముందుగా సువిధా పోర్టల్లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. కానీ కొన్ని అత్యవసర పరిస్థితిల్లో రాజకీయ పార్టీలు 48 గంటల ముందు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం లేని పక్షంలో ఆఫ్ లైన్ ద్వారా కూడా అత్యవసర ధరఖాస్తులను స్వీకరించి, ఆ వివరాలు అన్నింటినీ ఎన్కోర్ పోర్టల్లో నమోదు చేసి సకాలంలో తగిన అనుమతులను జారీచేయాలని సూచించారు. ముందుగా అనుమతి పొందిన తదుపరే ఇంటింటి ప్రచారానికి వెళ్లాలనే నిబంధన అమలు దుస్సాధ్యమని, ఈ నిబంధనను పున: సమీక్షించాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ముక్త కంఠంతో కోరారన్నారు. ఈ నిబంధన అమలు విషయంలో పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాన్ని పరిశీలించడంతో పాటు, భారత ఎన్నికల సంఘం దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ అంశంపై త్వరలోనే సరైన నిర్ణయం తీసుకొని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబందించి భారత ఎన్నిక సంఘం మార్గదర్శకాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, స్థానిక సంస్థల చట్టం, జి. హెచ్. ఎం. సి. చట్టాలను పరిగణలోకి తీసుకుంటూ అనుమతులను మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆయన సూచించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన వాణిజ్య స్థలాలతో




పాటు కార్యాలయాల్లో కూడా ఎటువంటి రాజకీయ ప్రకటనలు, హోర్డింగులు, పోస్టరులు, బ్యానర్లను అనుమతించ వద్దన్నారు. ప్రస్తుతం జాతీయ, ప్రధాన రహదారుల ప్రక్కనున్న హోర్డింగులను అన్ని రాజకీయ పార్టీలకు సమాన ప్రాతిపదికన కేటాయిచాలని, నూతన హోర్డింగులకు అనుమతులను ఏమాత్రం ఇవ్వద్దన్నారు. ప్రైవేటు భవనాలపై వాల్ పెయింట్స్ కు ఎటు వంటి అనుమతిలేదని, ఇప్పటికే ఉన్నవాటిని వెంటనే చెరిపించేయాలన్నారు. ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు భవనాలపై ఇప్పటికే ఉన్న హోర్డింగులు, కటౌట్ల భద్రతను, నిర్మాణ స్థిరత్వాన్ని ఒక సారి పరిశీలించాలని, స్ట్రక్చర్ లో ఏమాత్రం దృఢత్వం లేకపోయినా ప్రకటనలకు అనుమతించ వద్దన్నారు. ముందస్తు అనుమతితో ప్రైవేటు ప్రాంగణాల్లో సులువుగా తరలించగలిగే ఒక జండాను, చిన్న బ్యానర్ ను ఏర్పాటు చేసుకొనేందుకు అనుమతించాలని సూచించారు. అదే విధంగా సి-విజిల్ ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టాన్ని పటిష్టంగా అమలుపరచడం తదితర అంశాలపై కూడా ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు.

# టిడిపి పాలనలోని నంద్యాల అభివృద్ధి.. నంద్యాలకు వైసీపీ చేసింది శూన్యం








**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** టిడిపి పాలనలోనే నంద్యాల అభివృద్ధి జరిగిందని వైసీపీ నంద్యాల కు చేసిన అభివృద్ధి శూన్యమని నంద్యాల ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ టీడీపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి తెలిపారు. నంద్యాల విశ్వ నగర్ నందు బుధవారం నాడు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి నంద్యాల టిడిపి జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, ఏవిఆర్ ప్రసాద్, తులసిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ధరలు అన్ని పెంచుకుంటూ వెళ్లి ప్రజలపై భారాలు వేసి ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తుంది అన్నారు. పరిశ్రమలు కట్టకుండా ప్రాజెక్టులు కట్టకుండా ఉపాధి కల్పించకుండా ప్రజల్ని మభ్యపెట్టి ఈ వైసీపీ ప్రభుత్వం తమ పబ్బం గడుపుకుంటుందన్నారు. నంద్యాలలో వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని టిడిపి హయాంలో చేసిన వాటికి రిబ్బన్ కటింగ్ చేసుకుంటుందన్నారు. నంద్యాలలో ఏ పని చేసినా సగం సగం చేసి వదిలేస్తుందన్నారు. కాబట్టి ప్రజలందరూ వీటిని అన్నిటినీ గమనిస్తున్నారని 2024లో జరిగే ఎలక్షన్లో ఈ వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఈ వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిల్పాకు మరో షాక్..

**- వైసిపికి అబ్దుల్లాపురం సర్పంచ్ రాజీనామా... టిడిపిలో చేరిక**






**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** శ్రీశైలం నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్సీపీ నుంచి వలసల పరంపర కొనసాగుతోంది, బుధవారం వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామ సర్పంచ్ అంబాల నాగలక్ష్మమ్మ, మండల సీనియర్ నాయకుడు ఉదారు రామలింగా రెడ్డి, అంబాల రామకృష్ణ రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నెం రత్న స్వామి, మాజీ వార్డు సభ్యుడు శీలం మౌలాలి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మన్నెం చంద్ర శేఖర్, మాజీ వార్డు సభ్యుడు లబ్బి నాగ స్వామి, 8వ వార్డు సభ్యుడు మల్లెపూల వీరన్న తదితరులతో పాటు 60 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఎమ్మెల్యే శిల్పాకు మరో ఎదురు దెబ్బ





**ఆంధ్ర ప్రగతి/బండి ఆత్మకూరు,మార్చి 27:** బండి ఆత్మకూరు మండలం పరమటూరు గ్రామంలో అధికార వైఎస్ఆర్సీపీ, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి మరో ఎదురుదెబ్బ తగిలింది. బుధవారం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పి.రాజగోపాల్ రెడ్డి, రంగస్వామి రెడ్డి, మురళీధర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో 150 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బుడ్డా కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## ఇఫ్తార్ విందులో ఎన్ఎండి ఫిరోజ్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల మార్చి 27:** నంద్యాల టౌన్ మసీద్ ఏ రసూల్ , మసీద్ ఏ సఫా మార్వ , మసీద్ ఏ యాసిన్ , మసీద్ ఏ పోలీస్ లైన్, మసీద్ ఏ మక్బూల్ ఆలంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఒక పొద్దు ఉంటారని వారికి ఆ అల్లా ఎల్లవేళలా తోడుండాలని అంత మంచి జరగాలని తెలియజేశారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

